# నిరుద్యోగులకు ఉపాధి కల్పన దిశలో ముందుకు వెళుతున్న ప్రజా ప్రభుత్వం

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## యువతతోనే రాష్ట్ర అభివృద్ధి



అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 21:

అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ మరియు నాగర్ కర్నూలు జిల్లా పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన అవకాశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తుంది. అదేవిధంగా నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, ఎం ఎస్ ఎం ఈ అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతీ యువకులు చేరువ చేసే దిశగా అది కారులో ప్రజాప్రతినిధులమైన మేము ఆదిశేక పని చేస్తున్నాము. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ ఎం ఎస్ ఎం వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు లోన్లు రుణాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ చెప్పుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అచ్చంపేట నియోజకవర్గంలోని యువకులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో చిన్న మద్దతురా పరిశ్రమలు ఏర్పాటు మొదలైన అంశాలపై గత నెలలో నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కృషితో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గమని ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకర్ల కృషి చేయాలన్నారు దీనికి ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీ మల్లు రవి రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు సి ఎస్ ఆర్ నిధులతో విద్యా వైద్యానికి ఖర్చు చేసి మెరుగైన వసతులు అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాలు సంక్షేమ వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం అడ్వైజర్ బోర్డు సభ్యులు రాములు యాదవ్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్,విజయ డైరీ చైర్మన్ నాసరయ్య యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామనాథం, ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మధిరలో సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం

మధిర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి-మాగి ముఖేష్):

మధిర పార్టీ కార్యాలయం లో నియోజకవర్గం స్థాయి సమావేశంలో ముఖ్యలుగా రాష్ట్ర కార్యదర్శి మరియు ఖమ్మం జిల్లా పార్టీ ఎలక్షన్ కమిటీ అధికారి ఫోనుగంటి పాపరావు మరియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. నియోజకవర్గం లో సభ్యత్వం నమోదు అన్ని మండలంలో వేగవంతం గా పూర్తి చేస్తున్న నాయకులు కు కార్యకర్తలు కు శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిదంగా తెలంగాణ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రతి నియోజకవర్గం లో బైక్ ర్యాలీ లు సభలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై ప్రతి కార్యకర్త పోరాడాలని అన్నారు. ప్రతి బూత్ లలో కమిటీలు వేగవంతం చేసి పార్టీ బలోపేతనికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమం లోమధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, రాష్ట్ర నాయకులు మరియుమధిర నియోజకవర్గం సభ్యత్వం కన్వీనర్ కళ్లెం విజయరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పట్టణం అధ్యక్షులు పాపట్ల రమేష్,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నూతక్కి నరసింహరవు, చింతకాని అధ్యక్షులు కొండా గోపి,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా మంకి బాధ్ కన్వీనర్ మర్శకట్ల స్వర్ణకర్, ఎస్సీ మోర్చా రవీంద్ర, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,జిల్లా నాయకులు రాఘవ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి మద్దిమడుగు బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

### వసతి, తాగునీరు, వైద్యలు అందుబాటులో ఉండాలి

### పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి-ఆర్.భరత్)-నవంబర్ 21:



పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలిసిన శ్రీ పబ్బతి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల జాతర ఏర్పాట్లు పై మద్దిమడుగు దేవస్థానం ఆలయ ప్రాంగణంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ రాములు నాయక్ ఆధ్వర్యంలో వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని డిసెంబర్ నెలలో మొదటివారం లో జరగనున్న మద్దిమడుగు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై అభివృద్ధి పనుల వసతి రోడ్లు నిర్మాణం త్రాగునీరు వైద్యం సేవలు మొదలైన ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి వసతులతో పాటు వైద్య మరియు త్రాగునీరు అదేవిధంగా ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగినది బ్రహ్మోత్సవాలు ప్రారంభయ్యే లోపు పనులన్నీ త్వరగా పూర్తి చేసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించడం జరిగినది. శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశానికి వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఆలయ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలతో ఆశీర్వదించడం జరిగినది. తదనంతరం పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ రాములు నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు శాలువాతో సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాలకమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## లగచర్ల గిరిజనుల మేలుకై పోరాటం ఆగదు

### తొర్రూరు బీఆర్ఎస్ నాయకులు

తొర్రుర్, (నేటి ఫోకస్న్యూస్)-నవంబర్ 21:



పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం బిఆర్ఎస్ నాయకులు లో గిరిజన నాయకులు, రైతులతో కలిసి మాట్లాడుతు..గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో గిరిజన మహా ధర్నా కార్య క్రమంకు అనుమతి ఇవ్వకుండా పోలీసులతో కలిసి పోలీసు రాజ్యం నడిపిస్తున్నారని అన్నారు.కొడంగల్ నియోజ కవర్గం లో లగచర్లలో గిరిజన రైతుల తో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించకుండా వారిని జైల్లో పెట్టించి సి ఎం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందు తున్నాడని అన్నారు.లగచర్ల గిరిజనులకు మేలు చేసేంత వరకు మా గిరిజనుల పోరాటం ఆగదని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో గద్దనెక్కి ఎ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చే యకుండా విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గిసేటన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడం తప్ప ప్రజలకు మేలు చేసే ఆలోచన లు చేయడం లేదని అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును తిట్టడం తప్ప ఈ నియోజక వర్గానికి ఎన్ని పను లు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కావడం లేదని, రైతుబంధు ఇవ్వక రుణ మాఫీ చేయక రైతులు ఎంతో ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, తొర్రుర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలునాయక్, ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నె నాగరాజు, లేగల వెంకట్ రెడ్డి, రాయిశెట్టి వెంకన్న, జనార్దన్ రాజు,పికు నాయక్,బాలు నాయక్, గుగులోతు శంకర్, మహంకాళి భూపతి, రమేష్, భిక్షపతి, బోజునాయక్, ఆశయ్య, స్వామి నాయక్,అరుణ్, బోలగాని వెంకన్న, సోమయ్య, రవి, సోమ్లా నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మధిర నియోజకవర్గంలో హరీష్‌రావు పర్యటనను జయప్రదం చేయండి



### చింతకాని మండలం ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో పర్యటన

### ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్ చింతకాని

మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో నేడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ 22న ఉదయం 11 గంట లకు ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో తన్నీరు హరీష్ రావు పర్యటిస్తారని,ఈ సందర్భంగా పలు రైతు కుటుంబాలను పరా మర్శించి, ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్ల య్య పై అక్రమ కేసు పెట్టి జైలుకు తరలించిన నేపథ్యంలో వారిని పరామర్శించి,కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు అని తెలిపారు. ఈ పర్యటనను బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

## గిరిజనుల కోసం నిర్మించిన మల్టీ పర్సస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





అచ్చంపేట, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 21 :

దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి జన ఆదివాసి న్యాయ మహా అభ్యన్వీయం జన్ మన్ పథకమును ప్రవేశ పెట్టడం జరిగింది దానిలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల పట్రాల్ చేన్ గ్రామంలో ప్రజలకు వారి అవసరాల కొరకు మల్టీపర్సస్ కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది. వీటిని గిరిజన ప్రాంత ఆదివాసి చెంచులు వినియోగించుకొనుట కొరకు అదేవిధంగా పత్రాలు చేనులో ఉన్నటువంటి చెంచుల అభివృద్ధి అవసరాలు మరియు అంగన్వాడి సమావేశాల నిర్వహణ మొదలైన అవసరాల నిమిత్తం మల్టీపర్స్ సెంటర్ ను ఏర్పాటు చేయడమైనది. దానిని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఆదివాసుల చర్చలు వారికి కావలసినటువంటి వస్తువులను ఎమ్మెల్యే డాక్టర్ చెప్పుడు వంశీకృష్ణ అధికారుల ద్వారా పంపిణీ చేసే విధంగా కృషి చేస్తామన్నారు అదేవిధంగా ఆదివాసి చెంచులకు అన్ని రకాలుగా అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తానని మరియు ఆదివాసి గిరిజనుల విద్యార్థులు ఉన్నత చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి చెంచు నాయకులు మరియు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఐటీడీఏ అధికారులు పాల్గొనడం జరిగినది.



